# <u>మూలా నక్షత్రం సందర్భంగా ట్రాఫిక్ మళ్ళింపులు</u>

మీడియా మిత్రులు అందరికి నమస్కారం. ది 29 /09/25 నా దసరా పండుగ నవరాత్రుల లో అమ్మవారి జన్మ నక్షత్రం మూల నక్షత్రం సందర్భంగా శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకునే ఆనవాయితీ ఉన్నందున అమ్మవారి టెంపుల్ కి వచ్చే భక్తుల యొక్క సౌకర్యార్థం కొన్ని ట్రాఫిక్ డైవర్షన్ ప్రాంతాలను గుర్తించడం అయినది. అనగా 1) పున్నమి ఘాట్ ఎంట్రెన్స్ (కుమ్మరిపాలెం సెంటర్) 2) తాడేపల్లి చెక్పోస్ట్ 3) ఆర్టీసీ ఇన్ గేట్, కనకదుర్గ ఫ్లైఓవర్ ఎంట్రెన్స్ 4) గద్ద బొమ్మ సెంటర్, గా ట్రాఫిక్ డైవర్షన్ ప్రాంతాలుగా గుర్తించడమైనది. సదరు డైవర్షన్ ప్రాంతాల వైపు నుండి 28/09/25 రాత్రి 7:30 గంటల నుండి 30/09/25 ఉదయం 10 గంటల వరకు ఎటువంటి వాహనాలను (ద్విచక్ర వాహనాల సైతం) అమ్మవారి గుడి వైపు అనుమతించబడదు. 1) తాడేపల్లి చెక్పోస్ట్ నుండి బ్యారేజీ వైపు వచ్చు వాహనాలను కనకదుర్గ వారధి వైపు నుండి మళ్ళించడమైనది 2) గుంటూరు, వారధి వైపు నుండి భవానిపురం, గొల్లపూడి, ఇబ్రహీంపట్నం వైపు వెళ్ళవలసిన వాహనదారులు కనకదుర్గ ఫ్లైఓవర్ మీదుగా మళ్లించడమైనది 3)Pcr, వైపు నుండి భవానిపురం,గొల్లపూడి, ఇబ్రహీంపట్నం, వైపు వెళ్ళవలసిన వాహనదారులను గద్ద బొమ్మ మీదగా, కాలేశ్వరం మార్కెట్, పంజా సెంటర్, విజి చౌక్, చిట్టినగర్, స్వరంగం మీదుగా మళ్ళించడమైనది.4) పున్నమి ఘాట్, కుమ్మరిపాలెం వైపు నుండి నగరంలోకి వచ్చే వాహనాలను గుప్తా సెంటర్ మీదగా సితార జంక్షన్, స్వరంగం, చిట్టినగర్, ఎర్రకట్ట, బి ఆర్ టి ఎస్ వైపుగా మలించడమైనది.5) ఇబ్రహీంపట్నం, గొల్లపూడి, వైపు నుండి నగరంలోకి ప్రవేశించు వాహనాలను గొల్లపూడి వై జంక్షన్ మీదగా సితార జంక్షన్, సివిఆర్ ఫ్లై ఓవర్, పైపుల్ రోడ్డు,సింగ్ నగర్ వైపు మళ్ళించడం అయినది.6) విజయవాడ సిటీ నుండి, ఆర్టీసీ ఇన్ గేట్ వైపు నుండి రాష్ట్ర సచివాలయ నికి, హైకోర్టు కు, మరియు రాజధాని అమరావతి వైపుకి వెళ్ళు వాహనదారులు కనకదుర్గ ఫ్లై ఓవర్ మీదుగా భవానిపురం ,గొల్లపూడి వెస్ట్ బైపాస్ మీదుగా కానీ లేదా కనదుర్గ వారధి, తాడేపల్లీ మీదుగా కానీ వాహనాలను మళ్ళించడం అయినది.

హైదరాబాద్, ఇబ్రహీంపట్నం, గొల్లపూడి వైపు నుండి వచ్చు వాహనాలకు బొబ్బూరి గ్రౌండ్, పున్నమి ఘాట్, భవానిపురం లారీ స్టాండ్, టీటీడీ ఖాళీ స్థల ప్రదేశం, ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్, మరియు ఈ ప్రాంతాలలో నుండి వచ్చు పెద్ద వాహనాలు అనగా బస్సులకు సోమవారి ఖాళీ స్థలం ను పార్కింగ్ ప్రదేశాలుగా గుర్తించడమైనది.

గద్ద బొమ్మ వరకు వచ్చే కార్లు మరియు ద్విచక్ర వాహనాలకు కాలేశ్వరం మార్కెట్ సెల్లార్, గాంధీ మున్సిపల్ హై స్కూల్ రోడ్డు పార్కింగ్ ప్రదేశాలకు గుర్తించడం అయినది. * విశాఖపట్నం, రాజమండ్రి, ఏలూరు వైపు నుండి వచ్చు వాహనాలకు వెస్ట్ బైపాస్ మీదుగా , సితార జంక్షన్ దగ్గర గల పార్కింగ్ ప్రదేశము గుర్తించడం అయినది. గుంటూరు అవనిగడ్డ మచిలీపట్నం వైపు నుండి వచ్చే వాహనాలకు బి ఆర్ టి ఎస్ రోడ్డు పాకెట్ ప్రదేశంగా గుర్తించడమైనది. కావున దూరప్రాంతం నుండి వచ్చే భక్తులు మరియు విజయవాడ పరిసర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు ఈ యొక్క పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి తమ యొక్క వాహనాలను నిలుపుకోవాల్సిందిగా కోరడమైనది.

కావున విజయవాడ నగరవాసులు, మరియు విజయవాడ పరిసర ప్రాంతాల్లో నివసించే స్థానిక ప్రజలు మూల నక్షత్రం సందర్భంగా అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు ఎటువంటి

ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ఈ యొక్క పైన తెలిపిన డైవర్షన్ మార్గాల వైపు నుండి ప్రయాణించి పోలీసు వారికి సహకరించగలరు.